పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరంలో ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 10 నవంబర్ 2026 పేజీలు : 8

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,9 నవంబర్ (ప్రజా జ్యోతి): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయడంతో పాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి కిషన్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బన్సీలాల్‌తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,





ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి

ప్రత్యేక చర్యలు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.9 కోట్లకు పైగా అభివృద్ధి పనులు..

జనవరి, 26 నాటికి నూతన ఆసుపత్రి భవనంలో వైద్య సేవల ప్రారంభం

దీపాల కాంతుల్లో మెరిసిన బొరిగాం

--భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్న గ్రామస్తులు

--పాల్గొన్న సర్పంచ్ రాథోడ్ వినేష్, నాయక్ మున్న మహారాజ్


నేరడిగొండ నవంబర్ 09(ప్రజాజ్యోతి): మండలంలోని బొరిగాం గ్రామంలో ఆదివారం దీపావళి పండుగ వేడుకలను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు, యువతులు, చిన్నారులు ప్రత్యేక సంప్రదాయ దుస్తులు ధరించి, చేతుల్లో వెలుగుతున్న మట్టి ప్రమిదలు (దీపాలు) పట్టుకుని గ్రామ వీధుల్లో సందడి చేశారు. తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం ప్రకారం, గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి దీపాలను చూపిస్తూ శుభం కలగాలని ఆకాంక్షించారు. ఇంటి ముంగిట్లో బంతిపూలతో అందంగా తీర్చిదిద్దిన ముగ్గుల మధ్య దీపాలు వెలిగించి, పెద్దల ఆశీర్వాదం తీసుకుని ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో చిన్నారుల ఉత్సాహం,



గ్రామస్తుల ఐక్యత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్, గ్రామ నాయక్ మున్న మహారాజ్, కారోబారి దేవిదాస్, డవ్ సోహన్, గేరియా సుదర్ సింగ్, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ప్రాచీన అన్నపూర్ణ మహాదేవశివ ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక ప్రత్యేక పూజలు





ఖానాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) పవిత్ర ఉత్తరవాహిని గౌతమి తీరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల అతి ప్రాచీన అన్నపూర్ణ మహాదేవ శివాలయంలో సోమాలయ అమావాస్య సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక శివలింగానికి వివిధ రకాల అర్చనతో పాటు ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు చండీ ఉపాసకులు విష్ణుభట్ల రాఘవ శర్మ (మున్న పంతులు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్తీకమాస ప్రారంభ దశలో మొదటి సోమవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివార్చనలు అభిషేకాలు లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ నికి ఇత్తడి బిందెను లక్ష్మీ సత్యనారాయణ దంపతులు బహుకరించారు ప్రతి సోమవారం నిర్వహించే ఈ పూజలతో పాటు ఈ దీపావళి సోమాలయ అమావాస్య పూజలకు అత్యంత శోభ సంతరించుకుంది అనంతరం పాల్గొన్న భక్తులకు మహా అన్న ప్రసాదం వితరణ చేశారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు విష్ణు పట్ల రాఘవ మాట్లాడుతూ మంగళవారం నుంచి ప్రారంభం కాను కార్తీక మాసంలో శివ విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయని ఈ పూజలో పాల్గొన్న భక్తులకు అత్యంత శాంతి సౌభాగ్యాలతో పాటు ముఖ్యంగా మహిళలకు నిండు ముత్తయిదువులుగా జీవించేందుకు శివ పార్వతుల కరుణాకటాక్షాలు లభిస్తాయని ఈ కార్తీకమాసం సందర్భంగా స్మార్తులు సేవలు అన్న బేధం లేకుండా ఆయా దేవాలయాల్లో భక్తులు పాల్గొని పూజలు చేసుకొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు

పట్టణ ప్రజలకు సుఖశాంతులతో మెలగాలి అంకం మౌనిక

ప్రత్యేక పూజలు పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు కార్తీక మాసం సందర్భంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొని పునీతులు కావాలన్నారు పట్టణ ప్రజలతో సుఖశాంతులతో మెలగాలని మహదేవ్ అన్నపూర్ణ శివపార్వతులను కోరుకున్నట్లు తెలిపారు

మస్కాపూర్,ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

సర్పంచ్ దొని కెని లక్ష్మి దయానంద్ దంపతులు



ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలను గ్రామ సర్పంచ్ దొనికిని లక్ష్మీ దయానంద్ దంపతుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ సంతోషాన్ని నింపాలనే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించినట్లు గ్రామ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఆడవాల శంకర్, ఉప్పు భీమన్న, బాసెట్టి నరసయ్య, గొల్ల లక్ష్మణ్,శ్రావణ్, ఉషన్న, సతీష్,నరేష్, లచ్చన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోనాల మండలంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



సోనాల, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సోనాల మండలంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఇందిరమ్మ ఇళ్లు” లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. నిరుపేదల సొంతింటికల సాకారమవుతున్న తరుణంలో, కొత్తగా నిర్మించుకు న్న,ఇందిరమ్మ ఇళ్లల్లో ఈసారి దీపావళి వేడుకలను అత్యంత ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు.

సొంతింటి సాకారంతో రెట్టింపు అయిన ఉత్సాహం:

గతంలో అద్దె ఇళ్లలో, పూరి గుడిసెల్లో జీవనం సాగించిన ఎంతో మంది నిరుపేద కుటుంబాలు, ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల ఆర్థిక సహాయంతో నేడు స్వగృహాల్లోకి అడుగుపెట్టాయి. దీపావళి పండుగను పురస్కరించుకుని లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లను మామిడి తోరణాలు, రంగురంగుల ముగ్గులు మరియు దీపాలతో సుందరంగా అలంకరించారు. కొత్త ఇళ్లలో కుటుంబ సభ్యుల సమక్షంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నా కర్ రావు, సర్పంచ్ బిందుజా రెడ్డి, ఉప సర్పంచ్‌తుల శ్రీకాంత్, మండల కన్వీనర్ గాజుల పోతన్న, డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి తదితర నాయకులు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

సోనాల, నవంబర్ 09 (ప్రజాజ్యోతి)సోనాల మండలంలోని మాదు గూడ, నాగు గూడా ఆదివాసి గిరిజన గొప్ప సాంప్రదాయమైన దండారి ఉత్సవంలో తుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారిని దండారి నృత్యకారులు వారి నృత్య ప్రదర్శనతో సాధారణంగా ఆహ్వానించి వారి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా కెసిఆర్ పైన అభిమానంతో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం రావాలని కెసిఆర్ పాటపై ఉత్సాహంతో తుల శ్రీనివాస్ తో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సాంప్రదాయం చాలా గొప్పవని వారి సంస్కృతి సాంప్రదాయాలు ముందు తరానికి తెలిసేలా కొనసాగించాలని ఆదివాసీల అభివృద్ధి కై అనునిత్యం పాటుపడతానని అందులో భాగంగా మాదు గూడ, నాగు



గూడా దండారీలకు మైక్ సెట్, డీజే బాక్సులను అందించడం జరిగింది. రానున్న రోజుల్లో మాట ఇచ్చిన ప్రకారం ప్రతి ఆదివాసి గ్రామానికి కొమురం భీం విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, అభిలాష్, హరీష్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా


గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన సీపీ

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, చట్టపరిధిలో సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను సీపీ స్వయంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదుల



పట్ల నిర్లక్ష్యం వహించకుండా సత్వరమే స్పందించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం పెంపొందించేలా విధులు నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో పోలీసుల నిఘా పటిష్టం ప్రజల భద్రతకు ప్రాధాన్యత



అర్ధరాత్రి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో సీపీ ఆకస్మిక తనిఖీలు

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): రాత్రి వేళల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ నిఘాను మరింత పటిష్టం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. ఇందులో భాగంగా ఆదివారం అర్ధరాత్రి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఆయన ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌తో కలిసి రైల్వే స్టేషన్ పరిసరాలను సందర్శించిన సీపీ.. రైల్వే సిబ్బంది, దుకాణాల యజమానులు, ప్రయాణికులతో మాట్లాడి



భద్రతా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న రాత్రి పెట్రోలింగ్, నిఘా చర్యలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణను పరిశీలించారు. దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయాల్లోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయా లేదా అని తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పోలీస్ నిఘా కొనసాగించాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సీపీ సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

కడెం ప్రాజెక్టు నుండి 700 క్యూసెక్కుల నీటి విడుదల ఎమ్మెల్యే వెడమ బొజ్జుపటేల్ వెల్లడి



ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం ప్రాజెక్టు నుంచి జన్నారం, దస్తూరాబాద్ మండలాల రైతుల కోసం 700 క్యూసెక్కుల నీటి విడుదల సోమవారం చేసినట్లు శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్ ప్రకటనలో తెలిపారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను సంప్రదించి, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కడెం ప్రాజెక్టు నుంచి జన్నారం, దస్తూరాబాద్ మండలాల రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ, రైతు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు అయితే రైతులు నీటిని పొదుపుగా వాడుకొని పంటలు కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోజ్జు పటేల్ అన్నారు

జీవో 76 ప్రకారం ఇంటి పట్టాలు ఇవ్వాలి

4 వ డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్

నస్పూర్ తహసీల్దార్‌కు వినతి



మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్‌లో నివసిస్తున్న ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో పాటు, ఇంటి నంబర్ల చేర్పులు, మార్పులు చేపట్టాలని మంచిర్యాల కార్పొరేషన్ 4 వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నస్పూర్ తహసీల్దార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 76 ద్వారా కొంతమందికి ఇంటి పట్టాలు అందించినప్పటికీ, ఇంకా అనేక కుటుంబాలకు పట్టాలు అందలేదని తెలిపారు. ఎన్నో సంవత్సరాల క్రితమే ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి పట్టాలు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు లేకపోవడంతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించడం లేదని, ఇంటి నంబర్ల చేర్పులు, మార్పులు కూడా జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు. ఎన్నికల హామీలను కూడా అమలు చేయాలన్నారు .ఎమ్మెల్యే అధికారంలోకి వస్తే సింగరేణి విశ్రాంత కార్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని, అలాగే పట్టాలు లేని ఇళ్లకు పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని స్థానికులు గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి నాలుగో డివిజన్ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో పాటు ఇంటి నంబర్ల సమస్యలను పరిష్కరించి, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తూముల నరేష్

మంచిర్యాల, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల్లో సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో పాత మంచిర్యాల 14వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన సందనగిరి రవి--రాధ, బొలిశెట్టి చందు--పద్మ నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూముల నరేష్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి టపాసులు కాల్చి, దీపాలు వెలిగించి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని



నింపుతోందని, సొంతింటిలో దీపావళి జరుపుకోవడం లబ్ధిదారులకు మరింత ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో నెం.14ను వెంటనే రద్దు చేయాలి

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదు

మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.14ను వెంటనే రద్దు చేయాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వం పెత్తనం చేయడం సమంజసం కాదన్నారు. నిబంధనల పేరుతో బీసీల స్వయం ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. జీవో నెం.14 బీసీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాల ట్రస్టులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలన్నారు. బీసీ ఆత్మగౌరవ భవనాల్లో సమావేశాలు, వివిధ కార్యకలాపాలు నిర్వహించుకునే విషయంలో కుల సంఘాల ట్రస్టులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, ఆయా భవనాలపై ట్రస్టులకు శాశ్వత హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు పార్టీ పదవుల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆత్మగౌరవ భవనాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ పెత్తనంతో జోక్యం చేసుకోవడం ఎంతమాత్రం సమంజసం



కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవో నెం.14ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా బీసీ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, రాయ మల్లు, నాగేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సాధికారతకు కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు

జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష సేవలందించిన ఉత్తమ వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.



మంచిర్యాల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రౌఫ్ ఖాన్ సూచించారు. దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. నిర్దేశిత నమూనాలో దరఖాస్తు పూర్తి చేసి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

అపురూపం.. ఆదివాసి సంస్కృతి



బోథ్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి) ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు అపురూపమైనవని నక్కలవాడ సర్పంచ్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ సోదరులు తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న అపురూపమైన కళలు, ఆచారాలు, సంప్రదాయాలు ఎంతో గొప్పవని తెలియజేశారు. పూర్వీకుల వారసత్వ సంపదైన సంస్కృతి సాంప్రదాయ కళలను భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మన సంస్కృతి మన అస్తిత్వ మన సంప్రదాయాలు మన గౌరవం వాటిని కాపాడుకోవాలని సూచించారు.గోండు జాతి కళలు, సంస్కృతి, సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

డ్రైనేజీపై నిర్మించిన రోడ్డును తొలగించాలి

ఏఐఎంఐఎం మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్నీ అఫాన్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం





మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జఫర్ నగర్ 53వ డివిజన్‌లో డ్రైనేజీ కాలువపై నిర్మించిన రోడ్డును తొలగించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎంఐఎం మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్నీ అఫాన్ కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీ కాలువపై రోడ్డు నిర్మించడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని, ఫలితంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువపై నిర్మించిన రోడ్డులోని అడ్డంకులను వెంటనే తొలగించి, కాలువను పూర్తిస్థాయిలో శుభ్రం చేయడంతో పాటు మురుగునీరు నిరంతరాయంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని సయ్యద్ ఇబ్నీ అఫాన్ విజ్ఞప్తి చేశారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు .ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో భద్రత, స్థిరత్వం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సొంతింటి కల సాకారమై కొత్త ఇంట్లో తొలి దీపావళి పండుగను జరుపుకుంటున్న నిరుపేద కుటుంబాల ఆనందంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు భాగస్వాములయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆహ్వానం మేరకు వారి నూతన గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. నక్క లావణ్య కుటుంబంతో సురేఖమ్మ దీపావళి వేడుకలు.. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్‌లో నక్క లావణ్య-మహేష్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబానికి నూతన వస్త్రాలు అందించి, టపాసులు కాల్చి పండుగ సంబరాల్లో





పాలుపంచుకున్నారు. దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని లావణ్య-మహేష్ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కొత్త ఇంట్లో తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నాలుగు కుటుంబాల ఇళ్లలో ఎమ్మెల్యే సందడి...హాజీపూర్ మండలంలోని రాంపూర్, దొనబండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన జోగినపెల్లి స్వాతి-శ్రీనివాస్, గుడెల్లి చంద్రకళ-రమేష్, సిరిపురం మల్లేశ్వరి-గణేష్, కొత్త భాగ్యలక్ష్మి-గంగాధర్ దంపతుల నూతన గృహాల్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి, మిఠాయిలు తినిపించి, కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చారు. సొంతింటి కల నెరవేరి కొత్త ఇంట్లో తొలి పండుగ జరుపుకుంటున్న కుటుంబాలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు...అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు సురేఖమ్మ కూడా మంచిర్యాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, స్థానిక కార్పొరేటర్ ఖలీద్, ఇతర కార్పొరేటర్లు, జిల్లా పీడీ బన్సీలాల్, హాజీపూర్ ఎంపీడీఓ వెంకట కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

130 మంది లబ్ధిదారులకు రూ.50.53 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ







మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అండగా నిలుస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ ప్రాంతాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు రూ.50,53,700 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటూ, ఆపదలో అండగా నిలుస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్య నారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం

సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత

ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకులు, యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్

శ్రీరాంపూర్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు








మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకులు, యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీరాంపూర్ ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకులు, యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ స్వగృహమైన రసూల్‌పల్లిలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయనతో పాటు ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు, అభిమానులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపడుతోందని, కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు గరిగ స్వామి, కలవెన శ్యామ్, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, కేంద్ర కార్యదర్శి పిన్నింటి మల్లారెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు ల్యాగల శ్రీనివాస్, శీలం చిన్నయ్య, ఏరియా కార్యదర్శులు రామకృష్ణ, వనదీప్, యూత్ వింగ్ కన్వీనర్ ఎల్పుల ప్రవీణ్, ఎస్ఆర్‌పీ-3 పిట్ కార్యదర్శి రిక్కల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా ఇస్తున్నాం

-----ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

-- 157 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు..

---- 67 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సాయం.



లక్షెట్టిపేట, నవంబర్ 9(ప్రజాజ్యోతి) : పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు చేయూతనందించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ఎఫ్), కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 157 మంది లబ్ధిదారులకు రూ.56,56,150 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 67 మంది లబ్ధిదారులకు రూ.67,07,772 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. ఇప్పటివరకు మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 3,388 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 3,850 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటునందిస్తోందని, ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యులు అంకతి శ్రీనివాస్, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్లు చల్లా నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.9 కోట్లకు పైగా అభివృద్ధి పనులు..

జనవరి, 26 నాటికి నూతన ఆసుపత్రి భవనంలో వైద్య సేవల ప్రారంభం







మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. వైద్య రంగానికి గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్‌టీ) నిధుల నుంచి రూ.9 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రెండు నూతన అంబులెన్సులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామని, వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు మాతా శిశు ఆసుపత్రికి నాలుగు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆరు చొప్పున మొత్తం పది నూతన వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే రూ.4 కోట్లకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని, అదనంగా రూ.4.2 కోట్ల నిధులు మంజూరు కావడంతో త్వరలో మరిన్ని ఆధునిక పరికరాలను సమకూర్చనున్నట్లు వివరించారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు రూ.80 లక్షల వ్యయంతో రెండు ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేస్తున్నామని, వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హెచ్‌ఐవీ, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు నిధులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1,700 నుంచి 2 వేల మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని, మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని, అందరికీ ఎలాంటి వివక్ష లేకుండా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే ఆసుపత్రిలో పడకల సంఖ్య మరింత పెరుగుతుందని, నూతన ఆసుపత్రి భవనంలో సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ట్రామా కేర్, క్రిటికల్ కేర్, ఐసీయూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ తదితర అన్ని రకాల వైద్య సదుపాయాలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించే పీఎం రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు, ఒక యూరాలజిస్టు నియామకం జరిగిందని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పీజీ సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాల్లో పీజీ విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. వచ్చే ఏడాది సర్జరీ, అనస్థీషియా తదితర విభాగాల్లో పీజీ సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. లక్షెట్టిపేట ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు 300 నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. వైద్య కళాశాల, ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి 2027 జనవరి 26 నాటికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ. ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం, విద్య అని, ఈ రంగాల్లో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిమిత వనరులతోనూ వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు మరో రెండు, మూడు నెలల్లో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యల్లో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు చేసి కార్డియాలజిస్టును నియమిస్తే గుండె సంబంధిత వ్యాధులకు జిల్లాలోనే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను మంచిర్యాలలోనే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పనిచేయాలని, రోగులను అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తూ కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. అంబులెన్స్ సేవల నిర్వహణ, వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు, ఛార్జీలపై రాబోయే పది రోజుల్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన రెండు అంబులెన్సులు అంతర్ జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 26న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తరించి జిల్లాను వైద్య రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్ఎంఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాడు నీటితో కళకళ నేడు ఇసుకతో వెలవెల

మంచిర్యాలరూరల్ నవంబర్09(ప్రజాజ్యోతి) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల గోదావరి నదిలో నీటి మట్టం పూర్తిగా తగ్గిపోవడంతో దీపావళి పర్వదినం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.వర్షాలు లేకపోవడంతో గోదావరి నదిలో నీటి ప్రవాహం తగ్గి నది అంతా ఇసుక మేటలతో దర్శనమిచ్చింది. దీపావళి సందర్భంగా పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించాలని ఎంతో భక్తితో వచ్చిన భక్తులకు సరిపడా నీరు లేకపోవడంతో నిరాశ ఎదురైంది. ఒకప్పుడు జలకళతో కళకళలాడుతూ భక్తులను ఆకట్టుకున్న గోదావరి నది ప్రస్తుతం నీరు లేక ఇసుక తిన్నెలతో దర్శనమివ్వడం భక్తులను తీవ్ర మనోవేదనకు గురిచేసింది.గోదావరి నదిలో నీటి లభ్యత తగ్గిపోవడంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.గోదావరి నదికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు నదిలో నీటి లభ్యతపై సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.



కార్మిక--కర్షక ఐక్యతను బలోపేతం చేద్దాం

నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలు ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న నేపథ్యంలో, మహాసభల విజయవంతానికి కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను . సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అఖిల భారత రైతు సంఘం, తెలంగాణ రైతు సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు కనీస న్యాయమైన మద్దతు ధర లభించకపోవడంతో అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశ వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరకని పరిస్థితి నెలకొందని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే చర్యలు దీనికి మరింత కారణమవుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల అమలుకు చర్యలు చేపట్టిందని రంజిత్ కుమార్ విమర్శించారు. సమ్మె హక్కును కాలరాసే విధానాలను అవలంబిస్తోందని, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్ట సవరణ ప్రతిపాదనలు రైతులు, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వీబీ--జీ రామ్‌జీ పథకాన్ని తీసుకురావడం, బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధించడం గ్రామీణ పేదలకు నష్టం కలిగిస్తాయని అన్నారు. దేశ సంపదను సృష్టించే రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులను విస్మరించి అదానీ, అంబానీ వంటి కొద్దిమంది పెట్టుబడిదారుల సంపదను పెంచే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. రైతాంగ, కార్మిక ఉద్యమాల ఐక్య పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తున్న అఖిల భారత రైతు సంఘానికి సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండలో 36వ జాతీయ మహాసభలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయమన్నారు. మహాసభల ప్రారంభ రోజైన నవంబర్ 15న లక్షలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మిక--కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్, అడ్లూరి అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

“ప్రజావాణి” దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి





మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): “ ప్రజావాణి” కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి . సోమవారం దరఖాస్తులను స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి – లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మన గ్రామంలో రీ-సర్వే పనులు ప్రారంభం



జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని బొమ్మన గ్రామంలో శనివారం భూ రీ–సర్వే పనులను తహశీల్దార్ బక్కయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బక్కయ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి సర్వే నంబర్ ను ఆధునిక పరికరాలతో క్షుణ్ణంగా కొలిచి, ఖచ్చితమైన హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులను సరిచేసి, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ భూములకు సంబంధించిన పాత పత్రాలు, పట్టాలు ఉంటే సర్వే సమయంలో చూపించాలని రైతులను కోరారు. రైతులందరూ సహకరిస్తే రీ–సర్వే పనులు త్వరగా, పారదర్శకంగా పూర్తవుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మస్కూర్ అలీ, సర్వేయర్ దినేష్, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం



ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వాటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఆయా నియోజక వర్గాల్లో మంత్రులు ఎమ్మెల్యేలు సంబరాలు జరుపుకోవాలని ఆదేశాల ఇటీవల జారీ చేశారు ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూరు మండల కేంద్రంలోని పకీర్ గుట్టలో మార్పా సునీత, వాల్కా జారుభాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాల్లో శనివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే గొప్ప కార్యక్రమమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల పట్టణంలో దీపావళి పండుగను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి వేంకటేశ్వర టాకీస్ రోడ్, మార్కెట్ రోడ్ ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి దుకాణాన్ని సందర్శించి వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, వ్యాపారస్తులకు వ్యాపారాభివృద్ధి, ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, రంగ శ్రీశైలం, అమిరిశెట్టి రాజ్ కుమార్, కార్పొరేటర్బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బేర సత్య నారాయణ, ఆకుల అశోక్ వర్ధన్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, రాకేష్ రెన్స, వైద్య శ్రీధర్, జయరామ రావు, రాకేష్ రెన్స, నాంపల్లి శ్రీనివాస్, అవిడపు రాజబాబు, బుద్దారపు రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం.

---ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు..

-- ప్రజా సమస్యలపై ఆరా..

-- ఇందిరమ్మ ఇళ్ల కుటుంబాల్లో ఆనందోత్సాహం !



లక్షెట్టిపేట, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. లక్షెట్టిపేట మండలంలోని పాత కొమ్ముగూడెం, కొత్త కొమ్ముగూడెం గ్రామాల్లో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రజలతో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్త కొమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సంబరాల్లో భాగంగా లక్షెట్టిపేట మండలంలోని చందారం, పాత కొమ్ముగూడెం గ్రామాల్లో నూతన గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ దంపతులు వెళ్లి కుటుంబ సభ్యులను అభినందించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కడెం నుండి 700 క్యూసెక్కుల నీటి విడుదల



జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి)
కడెం ప్రాజెక్టు నుంచి జన్నారం, దస్తూరాబాద్ మండలాల రైతుల కోసం శనివారం 700 క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విడుదల చేయించారు. పంటలకు సరిపడా సాగునీటి అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఉన్నతాధికారులతో మాట్లాడి నీటి విడుదలకు చర్యలు తీసుకున్నారు.ఈ నీటి విడుదలతో జన్నారం, దస్తూరాబాద్ మండలాల్లోని రైతులకు సాగునీటి కొరత తీరి, పంటలకు ఎంతో మేలు జరగనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తెలియని ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉండడంతో నీటి కొరత తీవ్రంగా ఉందని,కావున ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పంటలు ఎండి పోకుండా నీటి విడుదలకు కృషిచేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

యువత క్రీడల్లో రాణించాలి..

విద్యకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

-- శ్రీనివాస్ రాంటెంకి

బద్దెంపల్లి యువతకు వాలీబాల్ కిట్ అందజేత



మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండలం మారుమూల ప్రాంతమైన చామనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బద్దెంపల్లి గ్రామ యువతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, బెల్లంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ రాంటెంకి ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ క్రీడా సామగ్రిని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువతతో మాట్లాడిన శ్రీనివాస్ రాంటెంకి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక చైతన్యం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మురుకుగా పాల్గొనాలని అవగాహన కల్పించారు. మారుమూల గ్రామాల్లోని యువతకు క్రీడా ప్రోత్సాహం అందించడం, వారి ప్రతిభకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువత అభ్యున్నతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని శ్రీనివాస్ రాంటెంకి తెలిపారు. ఈ కార్యక్రమం లొ స్థానిక వార్డ్ సభ్యులు దివాకర్, యువ నాయకుడు శంకర్,గణేష్, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

,సిర్పూర్(టి) లోని దుబ్బగూడ గ్రామంలో గ్యాస్ పేలి ఇల్లు దగ్ధం 50 లక్షల వరకు పైగా ఆస్తి నష్టం కట్టు బట్టలతో మిగిలిన ఎల్ములే మోహన్ కుటుంబం

తులం నరా బంగారం, తులం వెండి 5 లక్షల రూపాయల నగదు, ఫర్నిచర్,బెడ్లు,విలువైన ఇంటి సామాగ్రి తోపాటు

ఆధార్ కార్డులు, రేషన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ లు, భూమి పట్ట పాసు బుక్, ముగ్గురు పిల్లలకు సంబంధించిన ఉన్నత విద్య సర్టిఫికెట్లు,

పరుపులు, బెడ్ షీట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు దగ్ధం:

విపరీతమైన అగ్ని ఆహుతికి వెనుక చాప్లే సంపత్ తండ్రి సుధాకర్

బిల్డింగ్ యొక్క కిచెన్ రూమ్ పిఓపి వైరింగ్ కాలిపోయి 5 లక్ష నష్టం వాటిల్లినట్లు:

అదేవిధంగా దగ్ధమైన ఇంటి ప్రక్కన ఉన్న మరొకరి ఇంటి షెడ్డు కూడా దగ్ధం 5 నష్టం జరిగినట్లు గ్రామస్తుల సమాచారం:

సిర్పూర్(టి)తాహసిల్దార్ రహీముద్దీన్ ఆదేశాలతో ఘటన స్థలానికి చేరుకున్న గిర్దావత్ లు, జూనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది:

నష్టపరిహార అంచన నివేదికను తహసిల్దార్ కు సమర్పిస్తాం రెవెన్యూ అధికారులు:

నవంబర్ 9,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం లోని దుబ్బ గూడా గ్రామానికి చెందిన ఎల్ములే మోహన్ ఇంట్లో లేని సమయంలో గ్యాస్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధం. 50 లక్షల పైగా ఆస్తి నష్టం కట్టుబట్టలతో మిగిలిన మోహన్ కుటుంబం.తులంనరా బంగారం తులం వెండి, 5లక్షల రూపాయల నగదుతో పాటు ఉన్నత విద్య అభ్యసిస్తున్న పిల్లల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు రేషన్ కార్డ్, బ్యాంకులకు సంబంధించిన పాస్ బుక్కులు,వ్యవసాయ భూమికి సంబంధించిన పట్ట పాస్బుక్ అదే విధంగా వివిధ ముఖ్య మైన డాక్యుమెంట్లు కాళీ బూడిదయ్యాయని లబోదిబోమంటూ వాపోతు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎల్ములే మోహన్ కుటుంబం విషయం తెలుసుకున్న తహసిల్దార్ రహీముద్దీన్ వెంటనే స్పందించి తహసిల్దార్ కార్యాలయ అధికారులు గిర్దావర్, జూనియర్ అసిస్టెంట్లు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కాలి బూడిదైనా ఇంటిని సందర్శించారు. అనంతరం వారు ప్రజా జ్యోతి జర్నలిస్టు కబీర్ అహ్మద్ తో మాట్లాడుతూ...నష్ట పరిహారం అంచనా నివేదికను తాసిల్దార్ కు అందజేస్తామని అన్నారు. గ్రామస్తులతో కలిసి వార్డ్ మెంబర్ తిరుపతి విధి రాతకు బలైన దగ్ధమైన ఇంటి యజమాని కుటుంబం తో కలిసి మాట్లాడిన వివరాల ప్రకారం దుబ్బ గుడాకు చెందిన ఎల్ములే మోహన్ తండ్రి శంకర్ కు భార్య, ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు అన్వేష్, గాయత్రి, గంగోత్రి, 5గురు నివసించే నిరుపేద కుటుంబం కూలి చేస్తూ జీవిస్తున్న తరుణంలో విధిరాత కలిసి రాక ఇంట్లో ఎవరూ లేని సమయంలో గ్యాస్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని, 50 లక్షల పైగా నష్టం జరిగినట్లు తెలిపారు. ఇంటి యజమాని ఎల్ములే మోహన్,భార్య లబోదిబో మంటూ బోరున ఏడుస్తూ ఆందోళన చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులను, మండల అధికారులను ప్రభుత్వం ద్వారా 50 లక్షల నష్ట పరిహారం అందించాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా సిర్పూర్ టి ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి బాధితుడైన ఎల్ములే మోహన్ కుటుంబాన్ని ప్రమార్శించి ఇంటిని సందర్శించి నష్ట పరిహారం ఇప్పించి, సహాయ సహకారాలు అందించి నష్టపరిహారం వచ్చేవరకు ఆర్థికంగా సహకరించి ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదనతో వేడుకుంటూ విన్నపం చేశారు.తమ కుటుంబా నికి సంబంధించిన కాలిపై దగ్ధమైన ఆధార్ కార్డులు,రేషన్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్ లు, వ్యవసాయ భూమి పట్ట పాస్ బుక్ తో పాటు కుమారుడు అన్వేష్ కు చెందిన ఉన్నత విద్య బీటెక్ సర్టిఫికెట్లు, కుమార్తెలైన గంగోత్రి, గాయత్రీలకు సంబంధించిన ఇంటర్మీడియట్ ద్రువీకరణ సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరిన బాధితులు మోహన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తూ వేడుకుంటున్నారు. ఇల్లు పూర్తిగా బురద కావడంతో కట్టు బట్టలతో మిగిలిన మోహన్ కుటుంబం జిల్లా అధికారులను, మండల అధికారులు సిర్పూర్(టి)ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వివిధ రాజకీయ పార్టీల





నాయకులను ఆవేదనతో వేడుకుంటూ బోరుమన్నా బాధితుడు మోహన్. అదేవిధంగా విపరీతమైన అగ్నికి ఆహుతి సెగలకు వెనుక ఉన్న చాప్లే సంపత్ తండ్రి సుధాకర్ బిల్డింగ్ లోని కిచెన్ రూమ్ లో చేసిన పిఓపి వైరింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్ కాలిపోయి దాదాపు 5 లక్షల నష్టం వాటిల్లినట్లు అదే విధంగా దగ్ధమైన ఇంటి ప్రక్కన ఉన్న మరొకరి ఇంటి షెడ్డు కూడా దగ్ధమై ఐదు లక్షల వరకు నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



లబ్ధిదారు కుటుంబంతో కలిసి పండగ జరుపుకున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

బాసర నవంబర్ 9 (ప్రజా జ్యోతి) బాసర మండలంలో లబ్ధి గ్రామంలో ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల ను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు ఆదివారం బాసర మండలం లబ్ధి గ్రామంలో నిర్వహించిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు పొందిన తోకలవాడ అనూష బాయ్ నర్సింగ్ కుటుంబంతో కలిసి వారి నూతన గృహంలో దీపావళి వేడుకలు జరుపుకున్నారు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి నిర్మాణ వివరాలు కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు మిఠాయిలు పిల్లలకు టపాసులు నోటు పుస్తకాలు



అందజేసి బాగా చదువుకోవాలని సూచించారు లబ్ధి గ్రామం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ముందంజలో ఉండడం అభినందనీయ మని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది నీ కలెక్టర్ పేర్కొన్నారు ఇళ్ల నిర్మాణంలో పురోగతికి కృషిచేసిన అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులను అభినందించారు ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల్లో సొంతింటి ఆనందాన్ని నింపుతోందని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు సొంత ఇంటిలో దీపావళి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు అనుషా బాయ్ పేర్కొన్నారు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కలెక్టర్ అధికారులకు






కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యయంతో కలిసి పని చేయాలని సూచించారు జాబ్ కార్డులు కలిగిన వారంతా వి బి జి రామ్ జి పథకం క్రింద ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు గ్రామ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరఫున చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో లాబ్ధి సర్పంచ్ శంకర్ బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ దొడపూర్ సర్పంచ్ సతీష్ పటేల్ టాకీ సర్పంచ్ విష్ణు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృత్ పటేల్ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ ఎంపీ ఓ గంగా సింగ్ వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల,9 నవంబర్ (ప్రజా జ్యోతి): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయడంతో పాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి కిషన్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బన్సీలాల్‌తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈలతో ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షను సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని, ఈ నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించి, సంబంధిత ప్రజాప్రతినిధుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరపాలని, అర్హులైన పేదల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. ఇళ్లు మంజూరైనా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలు సేకరించి, పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అనర్హుల స్థానంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హౌసింగ్ ఏఈలు ప్రతి ఇంటి నిర్మాణ దశను ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పూర్తయిన ఇళ్ల వివరాలను వెంటనే నమోదు చేసి నిర్మాణాల పురోగతిని స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు జాబ్ కార్డుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇసుక, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఆశించిన పురోగతి సాధించాలని అన్నారు. చేయూత పింఛన్ల పంపిణీ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఈ నెల 12వ తేదీలోగా అర్హులైన వారందరికీ పింఛన్ల మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ నెల 12న కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టి, 12 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేయాలని, ఈ నెల 19న అర్హులైన పింఛనుదారుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో భవనాలపై వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు (రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్) తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని, సాగునీటి చెరువులు, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, సరైన కొలతల పుస్తకం (ఎం.బి.) నమోదు చేయకుండా బిల్లులు సమర్పించినా, చెల్లింపులు జరిపినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రతిరోజూ పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ నిర్వహించి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా, అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

బాధితుల ప్రతి సమస్యపట్ల జవాబుదారీతనంతో ఉండాలి

సమస్యలు పరిష్కారమైన ప్పుడే పోలీసు వ్యవస్థపై ప్ర జలకు నమ్మకం పెరుగు తుంది

పోలీసు ముఖ్య కార్యాల యంలో ప్రజా ఫిర్యాదులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లా వ్యాప్తంగా 18 ఫిర్యా దులను నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ

సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారాని కి సూచనలు





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) బాధితుల ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చే స్తూ ప్రతి సమస్య పట్ల జవా బుదారీతనంతో ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్ర మం సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా 18 మంది ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్న వించారు. ఫిర్యాదులను స్వీ కరించిన జిల్లా ఎస్పీ బాధి తుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత అధికా రులకు ఫోన్ ద్వారా ఆదేశా లు జారీ చేశారు. ప్రతి ఫిర్యా దుపై సమగ్ర విచారణ చేప ట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. బాధితు ల సమస్యలను పరిష్కరిం చినప్పుడే పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం, విశ్వా సం మరింత పెరుగుతాయ ని తెలిపారు. ప్రజలు పోలీసుల ద్వారా పరిష్కరించ దగిన సమస్యలపై నిర్భయంగా జిల్లా పోలీసు కా ర్యాలయాన్ని లేదా నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కా ర్యకలాపాలు జరుగుతున్న ట్లు సమాచారం ఉంటే జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా నిర్వహిస్తు న్న 8712659973 వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపా రు. అసాంఘిక కార్యకలాపాలు లేని, గంజాయి మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా ఆ దిలాబాద్‌ను నిర్మించేందుకు యువత, ప్రజలు పోలీసుల కు పూర్తి సహాయ సహకారా లు అందించాలని జిల్లా ఎ స్పీ కోరారు. ఈ కార్యక్రమం లో సీసీ కొండరాజు, సిబ్బం ది వామన్, సునీల్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

అధికారంలో ఉన్న లేకున్నా అభివృద్ధికి సహకరిస్తా

దండారి వేడుకల్లో మాజీ సర్పంచ్

ఓరగంటి పెంటన్న



సిరికొండ, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) అధికారంలో ఉన్నాలేకున్నా అభివృద్ధికి సహకరించి గ్రా మ అభివృద్ధికి సహకరిస్తాన ని మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఓ రగంటి పెంటన్న తెలిపారు. సిరికొండ మండలంలోని జా కీర్ గూడా గ్రామంలో సోమ వారం జరిగిన దండారి వే డుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు భక్తిశ్రద్ధలతో దండారి వేడుకలను నిర్వహించుకోవడం ఆదివాసి గిరిజన సాంప్రదా యాలను పాటించడం ఆదివాసి గిరిజనులకే దక్కుతుం దని, సాంప్రదాయాలను పా టిస్తూ యువతకు సూచనలు చేస్తూ ఆదివాసి పెద్దలు ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామ పటేల్ కు మ్ర భీం రావ్ పటేల్ మాట్లా డుతూ గ్రామానికి కావలసి న కొత్త బల్బులు కావాలని చెప్పగా వెంటనే కొత్త స్తంభా లన్నీటికి బల్బులు ఇస్తానని గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు సిసి రోడ్ డ్రై నేజీ ఇతర అభివృద్ధి పను లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలి పారు. సర్పంచ్గా ఉన్నాలే కున్నా గ్రామానికి అన్ని సదు పాయాలను తనవంతుగా కల్పిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో సిరి కొండ గ్రామపంచాయతీని జాకీర్ గూడా గ్రామాన్ని అభివృద్ధి పనులను చేసే బాధ్యత నా పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాల్లో సందడి చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) సొన్నాల మండలం లోని దుబ్బగూడా చిన్నుగూడా దేవారిగూడ తదితర గ్రామా ల్లో జరిగిన ఆదివాసీలతో కలిసి దండారి వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని సందడి చేశారు. ఆదివాసీల సంస్కృతి, సం ప్రదా యాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే దండారి (గుస్సాడి) ఉత్స వాలు ఆదిలాబాద్ జిల్లా ప్ర త్యేకతను చాటి చె బుతు న్నాయని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కి గ్రామస్థులు, ఆదివాసీ పె ద్దలు, యువకులు సంప్రదా య పద్ధతిలో ఘనస్వాగతం పలికారు.అనంతరం దండారి ఉత్సవా ల్లో భాగంగా ఆదివాసీ కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ నృ త్యాలను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు. డప్పుల మో తలు, సంప్ర దాయ వేషధారణలు, ఆటపాటలతో గ్రామ మంతా పండుగ వాతా వరణం నెలకొంది. ఎమ్మెల్యే సైతం ఆదివాసీలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు మన ప్రాంతానికి ఎంతో ప్రత్యేకమైన గుర్తింపు నిస్తాయని, తరతరాలుగా కొనసాగుతున్న దండారి ఉత్సవాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆదివాసీల కళలు, ఆచారాలు, సంప్రదాయాలను పరి రక్షించుకుంటూ వాటి గొప్పత నాన్ని భవిష్యత్ తరాలకు తెలియ జేయాలని పేర్కొన్నారు.దండారి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు, ఆదివాసీ కళాకారులు, యువ తను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, ఆదివాసీ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్తో పత్తి దహనం

బాధిత కుటుంబానికి అం డగా నిలిచిన డీసీసీ అధ్యక్షులు

డా. నరేష్ జాదవ్

బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికితీసుకెళ్తామనిభరోసా



గుడిహత్నూర్, నవంబర్ 9, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండలంలోని తోషంతండా గ్రామంలో ఆదే శీల గోవింద్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమా దవశాత్తు మంట లు చెలరేగి ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి ద హనమైంది.ఈ ఘటన జరి గిన సమయంలో అదే ప్రాంతంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసి సి) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ వెంటనే స్పందించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలిసి స్వయంగా నీటితో మంటలను ఆర్పేందు కు ప్రయత్నించారు. సమయ స్ఫూర్తితో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత పత్తి దగ్ధం కాకుండా కొంతమేర కాపాడగలిగారు.ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే డా. నరేష్ జాదవ్ బాధిత కుటుంబానికి అండగా నిలిచి, జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తా మని భరోసా ఇచ్చారు. ప్రజలకు కష్టం వస్తే ముందుండి స్పందించడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం అని ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఒక జిల్లా స్థాయి నాయ కుడిగా మాత్రమే కాకుండా, ఆపద సమయంలో ప్రజల మధ్యకు వచ్చి స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్న డా. నరేష్ జాదవ్ సేవా తత్పరత పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజానాయకుడు మన ఆదిలాబాద్ జిల్లాకు ఉండటం గర్వకారణ మని కొనియా డారు. ఈ కార్యక్రమంలో డా.నరేష్ జాదవ్తో పాటు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు అసిఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తోషం తండాలో విషాదం

షార్ట్ సర్క్యూట్తో నిరుపేద ఇళ్ళు , పత్తి దహనం



గుడి హత్నూర్, నవంబర్ 9, (ప్రజా జ్యోతి) గుడిహత్నూర్ మండలం తోషం తండాలో విషాదం నెల కొంది. సోమవారం అకస్మా త్తుగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోఅగ్నిప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. అకస్మా త్తుగా చెలరేగిన మంటలకు ఇళ్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు, ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి కూడా పూర్తిగా దహనమై బూడిదైంది. సర్వస్వం కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగారో దిస్తున్న తీరు అందరినీ కల చివేసింది. పూట గడవడం కూడా కష్టమైన నిరుపేద కుటుంబం కావడంతో, ఈ భా రీ నష్టాన్ని వారు తట్టుకో లే కపోతున్నారు.

ప్రభుత్వం తక్షణమే ఆదు కోవాలి

సర్పంచ్ జితేందర్ జాదవ్

ఈ అగ్ని ప్రమాద దుర్ఘటనపై స్థానిక సర్పంచ్ జితేందర్ జాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సర్వస్వం కోల్పోయి నిరాశ్రయు లైన ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభు త్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పరంగా తక్షణ ఆర్థిక సాయం, ఇంది రమ్మ ఇళ్లు పథకం ద్వారా ఇళ్ళు మంజూ రు చేయాలని, నష్టపోయిన పత్తికి తగిన పంట నష్టపరిహారం అందిం చి ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వ రితగతిన పరిష్కరించాలి

ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



ఉట్నూర్, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మ కరందు అధికారులను ఆదే శించారు.సోమవారం ఐటీ డీఏ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల విన తులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికారు లకు పరిశీలించి తగిన చర్య లు తీసుకోవాలని సూచిం చారు.ఆసిఫాబాద్ మండ లం గోపాల్ గూడ గ్రామానికి చెందిన భీంబాయి తమ గ్రామానికి దేవుడు మందిరం మంజూరు కల్పిం చాలని, ఆసిఫాబాద్ మండలం ఇప్పలనగాం గ్రామానికి చెందిన శృతి తనకి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని, ఉట్నూర్ మండలం టక్కుగూడ గ్రామానికి చెందిన తాను బాయి తనకి ఏదైనా ఉద్యోగం మంజూరు కల్పించాలని, ఇంద్రవెల్లి మండలం మామిడి గూడ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ తనకి మెడికల్ ల్యాబ్ టెక్నీయాన్ ఉద్యోగం మంజూరు కొరకు దరఖాస్తు అందజేశారు. వివిధ ప్రాంతా ల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల లబ్ధి, వ్యవ సాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు.ప్రతి దర ఖాస్తు ను సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయు తంగా పరిశీలిం చి, నిబంధనల మేరకు త్వరితగతిన ప రిష్కరిం చాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదే శించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.

వాయిపేట గ్రామంలో ఘనంగా దండారి, గుస్సాడి ఉత్సవాలు

పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు

మన ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలి సోయం బాపూరావు







ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి)సిరికొండ మండలం లోని వాయిపేట గ్రామంలో ఆదివాసీల సంప్రదాయ పండుగ దండారి, గుస్సాడి ఉత్సవాలు సోమవారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కళారూపా లను వీక్షించి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు, గ్రామ స్తులతో ఆత్మీయంగా మమే కమయ్యా రు.ఈ సందర్భంగా సోయం మాట్లాడుతూ ఆదివాసీల దండారి, గుస్సాడి ఉత్సవాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకలని అన్నారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొ న్నారు. ఇలాంటి సంప్రదాయ పండుగలను భావితరా లకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆదివాసీ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందన్నారు. గ్రా మంలో రోడ్డు విద్యుత్ సమస్య ఉందని ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కొన్ని రోజుల క్రితం గ్రామంలో నేల కొన్న సమస్య కేసువిషయంలో ఎవరు అధైర్య పడొద్దనితాను ఆదివాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎల్ నినో ప్రభావం ఆదిలాబాద్ జిల్లా కు తీవ్రంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు నీటిని, విద్యుత్‌ను వృధా చెయ్యకుండా జాగ్రత్తలు పాటించాల ని సూచించారు.ఈ కార్యక్రమంలో పెందూర్ శంభూ మహారాజ్, కినక శంభూ మహారాజ్, మండల కన్వీనర్ కంచం లక్ష్మణ్, డిసిసీ ఉపాధ్యక్షులు మాధవ్ రావు పటేల్, మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షులు బొడ్డు దత్తు, సుంకిడి సర్పంచ్ రాథోడ్ గణపత్,సొంపెల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, వాయిపేట ఉప సర్పంచ్ అవినాష్, లక్ష్మీపూర్ సర్పంచ్ కుంరం దీపక్, ఉప సర్పంచ్‌లు తోకల రాజు, భీంరావ్,రాజ్ గోండ్ మండల అధ్యక్షులు యాదవ్‌రావు, మాజీ అధ్యక్షులు ఇమామ్, డైరెక్టర్‌లు పూర్కజగన్, దుర్వ ఆనంద్, పోయాం భారీకరావు, కిషన్ ప టేల్, వసంత్ రావు, మెస్రం నగేష్, జల్లు, గంగారాం, జల్పత్, దేవరీ, పటేల్లు, గ్రామ స్తులు తదితరులు పాల్గొ న్నారు.

బేల మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

వచ్చే సోమవారం లోగా కొనుగోళ్లు చేపట్టకుంటే రైతులతో కలిసి భారీ ధర్నా

మాజీ మంత్రి జోగు రామన్న

బేల, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుగు ణంగా పాలన సాగిస్తూరైతు ల ప్రయోజనాలను విస్మరి స్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు జోగు రామన్న మండి పడ్డారు. సోమవారం బేల మండల కేంద్రంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన బేలవ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ల పరిస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేశారు. మార్కెట్ ప్రారంభమై 20 రోజులు గడుస్తు న్నప్పటికీ ఇప్పటివరకు సీసీ ఐతో పాటు ప్రైవేట్ వ్యాపారులు కూడా పత్తి కొనుగోళ్లు ప్రారం భించకపోవడం దారుణమన్నారు. రైతులు పండించిన పత్తిని విక్రయించుకునేందుకు ఎదురుచూస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే సీసీ ఐ, ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళు ప్రారంభించాలని డి మాండ్ చేశారు. వచ్చే సోమవారంలోగా కొనుగోళ్లు ప్రారంభిం చక పోతే బేల మండల కేం ద్రంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఎల్‌ని నో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరానికి పది క్వింటాళ్ల పత్తిది గుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం ఒకటి, రెండు క్వింటాళు మాత్రమే వస్తుండటంతో రైతు లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమ యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నుంచి నిధులు తీసుకొ చ్చి రైతులను ఆదుకుంటామని హామీలు ఇచ్చిన బీజేపీ ప్రజాప్రతి నిధులు, నేటికీ కనీ సంపంట నష్టపరిహారం అం దించకపో వడం సిగ్గుచేటన్నా రు. స్థానిక బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు రైతుల సమస్యలపై దృష్టి సారించకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులపై సుంకాలు ఎత్తివేయడం వల్ల దిగుమతులు పెరిగి దేశీయంగా పత్తి సాగు చేస్తున్న తెలంగాణ రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంద న్నారు. మరోవైపు పత్తి ధరలు తగ్గేలా ప్రభుత్వ విధానాలు రైతుల ప్రయోజనాలకు విరు ద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం రైతుల సమ స్యలపై చిత్తశుద్ధితో స్పందించి బేల మార్కెట్‌లో వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేప ట్టి రైతులకు అండగా నిలుస్తామని జోగు రామన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రౌతు మనోహర్, సతీష్ పవర్, దేవన్న, మస్కి తేజ రావు, విప్పిన్, మంగేష్, దైవన్న, మురళి, ఎం.డి. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసుల వారసత్వానికి ప్రతీకలు బండారి వేడుకలు

గుస్సాడి, దండారీ వేడుకల్లో మాజీ ఎంపి, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు





తలమడుగు, నవంబర్ 9, (ప్రజాజ్యోతి) ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు దండారి ఉత్సవాలు అని ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సకినాపూర్, నడుంపల్లి గ్రామాల్లో నిర్వహించిన గుస్సాడి, దండారీ వేడుకల్లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న నాయకులకు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో గుస్సాడిలు ఘన స్వాగతం పలికి అతిథులకు శాలువాతో సన్మానించారు. గుస్సాడి, దండారీ నృత్యాలను తిలకిస్తూ కళాకారులను, గ్రామస్తులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ గుస్సాడి, దండారీ నృత్యాలు ఆదివాసీల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆదివాసీ ఆచారాలు, సంప్రదాయాలు, కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే ఆదివాసీ యువత చదువులపై దృష్టి సారించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గుస్సాడి, దండారీ వేడుకలు నిర్వహించుకునేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఆదివాసీ కళలు, సంస్కృతికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆదివాసీ కళాకారులను ప్రోత్సహిస్తూ వారి సంప్రదాయాలకున్న తగిన గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మండల అధ్యక్షులు కాస్తల ప్రతాప్, గ్రామ పటేల్ నైతం అయ్యు, ఆత్రం జంగు, సిదం చిన్ను, గ్రామ సర్పంచ్ మెస్రం నిఖిత, నగేష్, ఉప సర్పంచ్ ఆత్రం సంతోష్, మాజీ జెడ్పిటిసి బాపన్న, ప్రకాష్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి అధికారుల ప్రత్యేక దృష్టి సారించాలి





స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) ప్రజావాణి లాగిన్‌లోని దరఖాస్తులన్నింటినీ నిబంధనల ప్రకారం తగిన సమాధానాలు పంపేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రుతో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సంబంధ, ఇతర సమస్యలపై జిల్లా స్థాయిలో 11, మండల స్థాయిలో 9 దరఖాస్తులు రావడం జరిగిందని వెల్లడించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, తక్షణమే వాటిని క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ఎక్కడా ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అలాగే నిర్దేశిత లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం యథావిధిగా, సకాలంలో పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలికల, బాలుర హాస్టళ్లలో మెనూ అమలు, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా భోజన వసతులు, ఇతర అంశాలపై ఫిర్యాదులు వచ్చినందున ప్రత్యేక కాంప్లెక్సులు, హాస్టళ్లలో క్షుణ్ణంగా పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. హాస్టళ్ల తనిఖీలలో ఏవైనా లోపాలు లేదా ఇబ్బందులు గుర్తిస్తే, వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి తక్షణ విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్ఓ ప్రవీణ్, డీఆర్డీఓ రవీందర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

అదిలాబాదులో టాటా ఏఐ ఏ ఇన్సూరెన్స్ కన్సల్టెన్సీ ప్రారంభించిన ఎంపీ జి నగేష్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కన్సల్టెన్సీ అగస్త్యసేన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపి తో బ్రాంచ్ మేనేజర్ కే వీరస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విజయ్ కుమార్, నాగులు బి షేక్, సౌమ్య రుచిత ప్రమోద్ చైతన్య.అంబేకర్ పాశీదు, సత్యప్రకాశ్, కన్సల్టెన్సీ యజమాన్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుమేళా సదస్సును వీక్షించిన అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రూ



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) సోమవారం కొండగల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన రైతుమేళా సదస్సును మావల మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా 'ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు

అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) ఆదివారం మావల మండల కేంద్రంలో 'ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిం చారు.ఈ వేడుకల్లో ఇందిర మ్మ ఇంటి లబ్ధిదారులు కారం స్వప్న, కలగట్టు మంజుల గృహాలలో అదనపు కలె క్టర్ ఆర్.ఎస్. చిత్రు, మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ లతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దీపాలు వెలిగించి, లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకుని ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఏఈ నశీర్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ ఉప సర్పంచ్ స్వప్న అడెల్లు, దేరా కృష్ణారెడ్డి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామ స్థులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం

: సర్పంచ్ పిలుపు



నేరడిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి):వడూర్ గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ ఇంటి వద్ద ఆదివాసీ సంప్రదాయ గుస్సాడి నృత్యాలు అత్యంత వైభవంగా ప్రదర్శించబడ్డాయి. రెంగన్వాడి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, గుస్సాడి కళాకారుల అద్భుతమైన విన్యాసాల తో సందడి చేశారు. డప్పు చప్పుళ్లు, గుస్సాడి వాయిద్యాల హోరు, కళాకారుల సంప్రదాయ నృత్య విన్యాసాలతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా గిరిజన సంస్కృతితో మార్మోగింది.ఈ సందర్భంగా గుస్సాడి కళాకారుల ప్రదర్శనను సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన ఆదివాసీల గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు మన పురాతన జీవన విధానానికి ప్రతీకలని, వాటిని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఉద్ఘాటించారు. గిరిజన కళలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి గ్రామస్థులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, గిరిజన పెద్దలు మరియు కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 9,(ప్రజాజ్యోతి)ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధ నల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరిం చారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా వాణి లాగిన్‌లో నమోదైన ప్రతి దరఖాస్తుకు నిబంధనల ప్రకారం సముచిత సమాధానం అందించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అటల్ పెన్షన్ యోజన అమలులో నిర్మల్ జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు

అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) అమలులో 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లా 95 శాతం నమోదు లక్ష్యాన్ని సాధించి ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. జిల్లాలో మొత్తం 56,145 మంది ఈ పథకంలో చేరగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విశేష కృషి చేశారు.ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఎఫ్ఆర్డీఏ సీజీఎం ఆశుతోష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అవార్డును అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ ఎల్‌డీఎం రాంగోపాల్‌ను అభినందించారు. జిల్లాకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బోరజ్ లో ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబురాలు



బోరజ్, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) కొత్తగా ఏర్పడిన బోరజ్ మండలంలో సోమవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు.ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ మిని స్టర్ పొంగులేటి శ్రీనివాస్ రె డ్డి, ఇన్చార్జి మినిస్టర్ జూప ల్లి కృష్ణా రావు, డిసిసి ప్రెసి డెంట్ నరేష్ జాదవ్, కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ల ఆదే శానుసారం బోరజ్ మండల ఎంపీడీవో నారాయణ, సెక్రె టరీ సునీత, హౌసింగ్ ఏఈ షాలిని లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కూర్మ లావణ్య ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబురాలు ఘణంగా జరుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా వార్డు మెంబర్ ఫోరం కన్వీనర్ నాయిడి ప్రకాష్ రెడ్డి, భోరాజ్ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పొట్ట అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆశక్క, రామచందర్, సలీం, తోట రాజన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతాంగానికి వ్యవసాయ శాఖ అధికారులు అండగా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 9,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా రైతాంగానికి వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం అందుబాటు లో ఉంటూ అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన మెగా రైతు మేళా కార్యక్రమాన్ని సోన్ రైతు వేదిక నుంచి కలెక్టర్ వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు. జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ వీబీజీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి పొందాలని తెలిపారు. రైతులకు అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ, అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూ ఎస్ ఈఈలు అనిల్, సందీప్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీపీఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలి

అధికారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు



ఆసిఫాబాద్, నవంబర్ 9 ప్రజా జ్యోతి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వాంకిడి మండలం డాబా గ్రామానికి చెందిన కొమురం కిశహద్రి 30 ఏళ్లుగా సాగు చేస్తున్న పోడు భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని సింగారావుపేట గ్రామస్థులు తమ గ్రామానికి శాశ్వత రహదారి నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామ రైతులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.అలాగే ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలో పాఠశాల ఎదురుగా ఉన్న బెల్ట్ షాపును తొలగించాలని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. తిర్యాణి మండలం మంగి పంచాయతీ పరిధిలోని శ్రీరాంపూర్ గూడకు చెందిన మడావి రోజా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం గంగాపూర్‌కు చెందిన సాగాల చిన్నుబాయి తన కుమారుడి పేరిట ఉన్న పట్టా భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని దత్తారావు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

పాఠశాల,అంగన్ వాడి కేంద్రం లేక పిల్లలు విద్యకు దూరం,రేషన్ షాప్ కోసం మూడు కిలోమీర్ల ప్రయాణం

డోమ్మూర్ గాం గ్రామనికి సరైన రోడ్డు మార్గం లేక ఆదివాసి

ప్రజలతీ ప్రజాబ్బందులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్



నవంబర్ 9,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ నియోజక వర్గం తిర్యాని మండలం లోని దొంగూరు గం గ్రామనికి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక ఆదివాసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ అన్నారు.. గ్రామంలో సుమారు 20 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ ఆ గ్రామానికి మౌలిక వసతులు కల్పించడం లో ప్రభుత్వం జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేదం టీకానంద్ ఆరోపించారు.గ్రామం నుండి బయటికి రావాలంటే కనీసం 5 కిలోమీటర్లు కాలినడకన రావాల్సి ఉన్నది అత్యవసర సమయంలో కనీసం అంబులెన్స్ కూడా ఆ గ్రామానికి వెళ్లదని అన్నారు. పూర్తిగా ఆదివాసులు నివసిస్తున్న గ్రామనికి పాఠశాల లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు.అదేవిధంగా అంగన్ వాడి భవనం లేక గర్భిణీ స్త్రీలకు యుక్త వయసు బాలికలకు, చిన్నపిల్లల తల్లులకు సరైన పౌష్టికాహారం అందడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ రేషన్ షాప్ కు వెళ్లాలన్న నాలుగు కిలోమీటర్ల కాలినడక ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు ఆ గ్రామాల్లోనే పాఠశాల అంగన్ వాడి కేంద్రం రేషన్ షాపులో ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సరైన రోడ్డు మార్గం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దీనిపై దృష్టి సరించి నూతన రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసులన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అంటున్న ప్రభుత్వం నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి గ్రామాలు ఉన్నాయని అన్నారు దొంగుర్ గం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని పాఠశాల భవనం రేషన్ షాపు నూతన అంగన్వాడి ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు బైకులు ఎదురెదురుగా ఢీ.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైతంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

అత్యంత అసంభవం:

ట్రంప్ : ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో మరోసారి యుద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు అత్యంత తక్కువ అని అన్నారు. అయితే.. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు, హోర్ముజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశాలపై గట్టి ఒప్పందం కుదరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ డీల్‌కు ఇరాన్ అంగీకరించకపోతే తాము మరోసారి సైనిక దాడులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో అమెరికా 3 విమాన వాహక యుద్ధనౌకలను మోహరించిందని, అవి పూర్తిస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే.. వాటిని ధ్వంసం చేస్తే పునర్నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టొచ్చని, అందుకే అలాంటి చర్యలు తీసుకోవడం తనకిష్టం లేదని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వాంకిడి మండల పాత్రికేయులు



నవంబర్ 9,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో పాత్రికేయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడు తూ..... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ,వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా పాత్రికేయులు ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మొరం అక్రమ రవాణా ట్రాక్టర్ ను పట్టుకున్న తాసిల్దార్ కార్యాలయ జిపిఓ జోతేశ్వర్

సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ కు తరలింపు



నవంబర్ 9,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో అక్రమ మొరం రవాణా జోరుగా కొనసాగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న గ్రామ పాలనాధికారి జోతేశ్వర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ధోని తిరుపతి సన్నాఫ్ బాపు మొరం ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు పోలీసుల పరివేక్షణ లో ఉంచడం జరిగిందని తాహసిల్దార్ కార్యాలయ గ్రామ పాలన అధికారి జోతేశ్వర్ తెలిపారు.



నిన్నటితో ఆశ్వయుజ మాసానికి వీడ్కోలు నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం

దీపారాధనతో ఆధ్యాత్మిక వెలుగులు.. శివకేశవుల ఆరాధనతో పుణ్యప్రదమైన మాసం

కార్తీక స్నానాలు, దీపదానాలు, ఉపవాసాలు, వనభోజనాలకు విశేష ప్రాధాన్యం.. నెలరోజుల పాటు భక్తి పారవశ్యం

మంచిర్యాల, 10,నవంబర్ (ప్రజా జ్యోతి): దీపావళి పండుగతో నిన్నటితో ఆశ్వయుజ మాసం ముగియగా, నేటి నుంచి (నవంబర్ 10, మంగళవారం) అత్యంత పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమైంది. హిందూ సంప్రదాయంలో విశిష్టమైన స్థానాన్ని కలిగిన కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసంగా ప్రసిద్ధి చెందింది. భక్తి, ఆధ్యాత్మికత, నియమనిష్ఠలు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ మాసం డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగనుంది. నెలరోజుల పాటు ఆలయాలు, ఇళ్లు దీపకాంతులతో విరాజిల్లనున్నాయి. తెల్లవారుజామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించడం, శివాలయాల సందర్శన, అభిషేకాలు, దీపారాధనలు, ఉపవాసాలు, దానధర్మాలు చేయడం ఈ మాసంలోని ప్రధాన ఆచారాలు. భక్తులు ఎంతో నియమనిష్ఠలతో కార్తీక మాసాన్ని ఆచరించేందుకు సిద్ధమయ్యారు.



శివకేశవుల ఆరాధనకు ప్రత్యేక మాసం....

హిందూ పురాణాల ప్రకారం కార్తీక మాసం శివుడికి, శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో శివారాధనతో పాటు విష్ణుమూర్తిని కూడా భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శివాలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వదళ పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తారు. విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, తులసి అర్చనలు జరుగుతాయి. మాఘ మాసం సూర్యారాధనకు, శ్రావణ మాసం లక్ష్మీదేవి ఆరాధనకు, ఆశ్వయుజ మాసం దుర్గాదేవి ఆరాధనకు ప్రసిద్ధి చెందినట్లే కార్తీక మాసం హరిహరుల ఆరాధనకు ప్రత్యేకతను సంతరించుకుంది.

కార్తీక స్నానాలకు విశేష ప్రాధాన్యం.....

కార్తీక మాసంలో తెల్లవారుజామున స్నానం ఆచరించడం అత్యంత పవిత్రమైన ఆచారంగా భక్తులు భావిస్తారు. నదులు, చెరువులు, పవిత్ర జలాశయాల్లో స్నానాలు చేసి అనంతరం దేవాలయాలను దర్శించుకుంటారు. సూర్యోదయానికి ముందే స్నానాలు ఆచరించి దీపారాధన, పూజలు చేయడం ఈ మాసంలోని విశిష్ట సంప్రదాయం. నదీ స్నానాలు సాధ్యం కానివారు ఇంటి వద్దనే స్నానం ఆచరించి భగవంతుడిని స్మరించుకుంటారు.

దీపారాధన.. కార్తీక మాసానికి ప్రత్యేక ఆకర్షణ...

కార్తీక మాసం అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది దీపారాధన. ప్రతిరోజూ సాయంత్రం ఇళ్లలో తులసి కోట వద్ద, దేవుని మందిరంలో దీపాలు వెలిగిస్తారు. ఆలయాల్లో దీపాలు సమర్పించడం, దీపదానం చేయడం విశేషంగా భావిస్తారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి రోజుల్లో దీపారాధనకు మరింత ప్రాధాన్యత ఉంటుంది. చీకటిని తొలగించే దీపం మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే ప్రతీకగా ఆధ్యాత్మిక సంప్రదాయాలు వివరిస్తాయి.

కార్తీక సోమవారాల ప్రతాలకు ప్రత్యేకత...

ఈ మాసంలోని సోమవారాలు శివారాధనకు అత్యంత విశిష్టమైనవిగా భావిస్తారు. భక్తులు ఉపవాసాలు పాటిస్తూ శివాలయాలకు వెళ్లి అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. కొందరు రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం శివదర్శనం అనంతరం పూజలు చేసి భోజనం చేస్తారు. కుటుంబ శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్యం, మనశ్శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

తులసి పూజ.. ఉసిరి చెట్టు ఆరాధన.....

కార్తీక మాసంలో తులసి పూజకు కూడా విశేష ప్రాధాన్యత ఉంది. ప్రతిరోజూ తులసి కోట వద్ద దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు. క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా తులసి వివాహం నిర్వహించడం అనేక ప్రాంతాల్లో సంప్రదాయంగా కొనసాగుతోంది అదేవిధంగా ఉసిరి చెట్టును పూజించడం, ఉసిరి చెట్టు సమీపంలో దీపాలు వెలిగించడం, వనభోజనాలు చేయడం ఈ మాసంలోని ప్రత్యేక ఆచారాలు. ప్రకృతిని దైవస్వరూపంగా భావించి చెట్లు, మొక్కలను గౌరవించాలనే సందేశం ఈ సంప్రదాయాల్లో అంతర్లీనంగా కనిపిస్తుంది.

వనభోజనాలతో కుటుంబ అనుబంధాలకు బలం....

కార్తీక మాసంలో వనభోజనాలకు ప్రత్యేక స్థానం ఉంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు కలిసి ప్రకృతి ఒడిలో వనభోజనాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం, పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమాలు కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయి. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో బంధుమిత్రులందరూ ఒకచోట చేరి ఆనందంగా గడిపేందుకు వనభోజనాలు మంచి అవకాశంగా నిలుస్తున్నాయి.

దానధర్మాలు.. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం...

కార్తీక మాసంలో పేదలకు అన్నదానం చేయడం, వస్త్రదానం, అవసరమైన వారికి సహాయం చేయడం, గోసేవ వంటి కార్యక్రమాలకు భక్తులు ప్రాధాన్యత ఇస్తారు. దేవాలయాల్లో అన్నదానాలు, భజనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తారు. భక్తి అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా ఇతరులకు సహాయం చేయడం, సేవాభావాన్ని పెంపొందించుకోవడంలోనూ ఉంటుందని ఈ మాస ఆచారాలు తెలియజేస్తాయి.

కార్తీక మాసంలో ముఖ్యమైన పర్వదినాలు...

ఈ ఏడాది కార్తీక మాసంలో పలు పర్వదినాలు భక్తులకు ఆధ్యాత్మిక సందడిని తీసుకురానున్నాయి. నవంబర్ 13న నాగుల చవితి, నవంబర్ 14న నాగ పంచమి, నవంబర్ 16న తొలి కార్తీక సోమవారం, నవంబర్ 21న క్షీరాబ్ధి ద్వాదశి, నవంబర్ 23న రెండో కార్తీక సోమవారం, నవంబర్ 24న కార్తీక పౌర్ణమి, నవంబర్ 30న మూడో కార్తీక సోమవారం, డిసెంబర్ 7న నాలుగో కార్తీక సోమవారంతో పాటు మాస శివరాత్రి పర్వదినాలు జరగనున్నాయి. ఈ పర్వదినాల సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, దీపోత్సవాలు, వ్రతాలు నిర్వహించనున్నారు.

కార్తీక పౌర్ణమి.. జ్వాలాతోరణానికి విశిష్టత...

కార్తీక మాసంలో అత్యంత ప్రధానమైన పర్వదినాల్లో కార్తీక పౌర్ణమి ఒకటి. నవంబర్ 24న వచ్చే ఈ పర్వదినం సందర్భంగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి శివాలయాలను దర్శించుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దీపోత్సవాలు, జ్వాలాతోరణం నిర్వహిస్తారు. జ్వాలాతోరణం దర్శనం శుభప్రదమని భక్తుల విశ్వాసం. ఈ రోజున దీపాలు వెలిగించడం, దానధర్మాలు చేయడం, భగవంతుడిని స్మరించుకోవడం విశేషంగా భావిస్తారు.

ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతత....

కార్తీక మాస ఆచారాలు మనిషిలో క్రమశిక్షణ, నియమనిష్ఠలు, భక్తిభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయి. తెల్లవారుజామున నిద్రలేవడం, పూజలు చేయడం, ఉపవాసాలు పాటించడం, కుటుంబ సభ్యులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని పెద్దలు చెబుతుంటారు. అయితే ఉపవాసాలు, స్నానాలు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా ఆచరించడం మంచిది.మొత్తంగా కార్తీక మాసం కేవలం పూజలు, వ్రతాలకు మాత్రమే పరిమితం కాకుండా భక్తి, సేవ, దానం, ప్రకృతి ప్రేమ, కుటుంబ అనుబంధాలు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. నెలరోజుల పాటు శివనామస్మరణతో ఆలయాలు మార్మోగనుండగా ప్రతి ఇంటా దీపకాంతులు ఆధ్యాత్మిక శోభను నింపనున్నాయి. హరహర మహాదేవ.. శంభో శంకర నామస్మరణతో భక్తజనం కార్తీక మాసాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించనున్నారు.